


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మార్చి 31, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# సన్నబియ్యం స్కీం ఎవరూ ఆపలేరు

**ఇక నుంచి పేదలకు శ్రీమంతులు తినే బియ్యం.. ప్రభుత్వాలు మారినా ఈ పథకం కొనసాగుతుంది**

- సన్నబియ్యం పంపిణీతో దళారులు, మిల్లర్ల దందాకు చెక్
- రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి పంపిణీ గతంలో
- ఏ ముఖ్యమంత్రికీ ఈ ఆలోచన రాలేదు
- వరి వేస్తే ఉరేనని రైతులను మాజీ సీఎం బెదిరించారు
- బిఆర్ఎస్ ఎస్ఎల్‌బిసిని నిర్లక్ష్యం చేసింది
- ప్రజలు అండగా నిలబడితే మరిన్ని సంక్షేమ పథకాలు
- హుజూర్‌నగర్ సభలో సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- సన్నబియ్యం పంపిణీ పథకానికి ప్రారంభోత్సవం



హుజూర్ నగర్: పేదలకు సన్నబియ్యం పథకం నిరంతరంగా కొనసాగుతుందని, ప్రభుత్వాలు మారినా సన్న బియ్యం పథకం ఎవ్వరూ ఆపలేరని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆదివారం ఉగాది పండుగ పర్వదినాన హుజూర్‌నగర్‌లో రేషన్ కార్డులకు సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అండగా నిలబడితే మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. శ్రీమంతులు తినే సన్నబియ్యం నేటి నుంచి దారిద్ర్యరేఖకు దిగువన ఉండే పేదలు కూడా తినే రోజు లు వచ్చాయన్నారు. ఏప్రిల్ నుంచి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమవుతుందని, ఉగాది రోజున సన్నబి య్యం పంపిణీని ప్రారంభించటం తనకెం తో సంతోషకరంగా ఉందని వెల్లడించారు. సాయుధ రైతాంగ పోరాటం, రోటీ కపడా ఔర్ మఖాన్, రెండు రూపాయల కిలో బియ్యం తర్వాత ఈ ప్రభుత్వం తెచ్చిన సన్నబియ్యం పథకం చరిత్రలో నిలబడుతుంది. సన్నబియ్యం ఆషామాషీ పథకం కాదు. ఏ ముఖ్యమంత్రి వచ్చినా సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు అని స్పష్టం చేశారు. పేదలకు 25 లక్షల ఎకరాలను అసైన్డ్ భూములుగా పంచిన చరిత్ర స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ సొంతమని, దేవుడి ఫోటో పక్కన ఇందిరమ్మ ఫోటో పెట్టుకునే సంస్కృతి తండాల్లో ఉండేదన్నారు. రూ.1.90కే పేదలకు కిలో బియ్యం ఇవ్వాలని మొదట ఆనాటి సిఎం కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి భావించారని, ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో రూ.2లకు కిలో బియ్యం పథకాన్ని ఎన్.టి.రామారావు ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం లో ఆనాడు మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు కె.జానారెడ్డి కీలకపాత్ర పోషించారని తెలిపారు. పేదలకు ఆహారభద్రత కల్పించాలన్న లక్షంతో కాంగ్రెస్ పార్టీ 1957లోనే రేషన్ దుకాణాలను ప్రారంభించి బియ్యం ఇచ్చేందుకు నిర్ణయించిందని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా వడ్లు పండించే జిల్లాల్లో నల్లగొండ జిల్లా ప్రధానమని ముఖ్యమంత్రి తెలిపారు. నల్లగొండ జిల్లా ప్రజలకు గొప్ప చరిత్ర ఉందని, నల్లగొండ జిల్లా పోరాటాల గడ్డ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మల్లు స్వరాజ్యం భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాయుధ పోరాటాలు చేసిన గడ్డ ఇది అన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా ఎందరో ప్రాణాలు అర్పించిన

(మిగతా 2వ పేజీలో)



## కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధం!

**ఆశావహుల్లో ఉత్కంఠ గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణపై చర్చలు?**

హైదరాబాద్ : తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఆదివారం మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావులతో కలిసి రాజ్ భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేబినెట్ విస్తరణ గురించే సీఎం రేవంత్ గవర్నర్‌తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఊహాగానాల నేపథ్యంలో గవర్నర్‌తో సీఎం సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, ఉగాది తర్వాత మంత్రి వర్గ విస్తరణ

(మిగతా 2వ పేజీలో)



## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

- ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 50 మంది మావోయిస్టులు
- వీరిలో 10మంది మహిళా మావోయిస్టులు
- అందరికీ పునరావాసం కల్పిస్తామన్న బీజాపూర్ ఎస్పీ

## ఇరాన్‌ను పేల్చేస్తాం... ట్రంప్ సీరియస్ వార్నింగ్

- అణు ఒప్పందంపై అమెరికా, ఇరాన్ అధికారుల మధ్య చర్చలు
- ఇరాన్ ఒప్పందంపై సంతకం చేయాల్సిందేనన్న ట్రంప్
- లేకపోతే బాంబు దాడులు తప్పవని హెచ్చరిక



## గ్రూప్-1 మెయిన్స్ టాపర్లు మహిళలే..

- జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేసిన టీజీపీఎస్సీ
- మల్టీజోన్-2లో టాప్ స్కోర్ 550 మార్కులు
- మల్టీజోన్-1లో టాప్ స్కోర్ 532.5 మార్కులు
- త్వరలో ప్రాథమిక ఎంపిక జాబితా విడుదల
- ఆ తర్వాత అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన



హైదరాబాద్: రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసు కొలువులుగా భావించే గ్రూప్-1 ఉద్యోగ నియామకాలకు సంబంధించిన అర్హత పరీక్షల ఫలితాల్లో మహిళలు టాపర్లుగా నిలిచారు. మల్టీజోన్-1, మల్టీజోన్-2 రెండుచోట్లా టాప్ ర్యాంకులను మహిళా అభ్యర్థులే సాధించారు. మల్టీజోన్-2లో టాప్ స్కోర్ 550 మార్కులు కాగా.. మల్టీజోన్-1లో 532.5 మార్కులు టాప్ స్కోర్‌గా ఉన్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించి జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎల్)ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదివారం విడుదల చేసింది. ఉగాది పండుగ సందర్భంగా అభ్యర్థులకు తీపికబురు అందించే ఉద్దేశంతో తెలుగు నూతన సంవత్సరం తొలి రోజున జీఆర్ఎల్‌ను విడుదల చేసినట్లు కమిషన్ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో

(మిగతా 2వ పేజీలో)



## పండుగ పూట విషాదం.. ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

కామారెడ్డి: ఉగాది పండగ వేళ కామారెడ్డి జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. చెరువులో మునిగి తల్లి, ముగ్గురు పిల్లలు మృతిచెందారు. దీంతో, వారి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనలో మృతులను మౌనిక (26), మైథిలి (10), అక్షర (8), వినయ్‌గా గుర్తించారు. వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డి మండలం వెంకటాపూర్‌కు చెందిన మౌనిక (26) చెరువు వద్ద బట్టలు ఉతుకుతోంది. ఈ క్రమంలో తన బిడ్డలు ముగ్గురూ చెరువులోకి స్నానానికి దిగారు. చెరువు లోతుగా ఉండటంతో నీటిలో మునిగిపోయారు. వారిని కాపాడేందుకు తల్లి ప్రయత్నించింది. ఈ క్రమంలో తల్లితో పాటు

(మిగతా 2వ పేజీలో)

## ఒడిశాలో రైలు ప్రమాదం



## సాంస్కృతిక వటవృక్షం

**::: ఆరెస్సెస్‌పై మోదీ ప్రశంసలు**



నాగ్‌పూర్/బిలాస్‌పూర్: మహారాష్ట్ర నూతన సంవత్సర వేడుక గుడీ పడ్వా సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాగపూర్‌లో పర్యటించారు. అక్కడి ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఆరెస్సెస్ గొప్పదనాన్ని, సంస్థ నేతల కృషిని ప్రస్తుతిస్తూ సందర్శకుల పుస్తకంలో హిందీలో భావోద్వేగపూరితంగా నోట్ రాశారు. ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో కలిసి సంస్థ

(మిగతా 2వ పేజీలో

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

## ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 50 మంది మావోయిస్టులు


## వీరిలో 10మంది మహిళా మావోయిస్టులు

## అందరికీ పునరావాసం కల్పిస్తామన్న బీజాపూర్ ఎస్పీ



మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్ గఢ్ లో 50 మంది మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయారు. బీజాపూర్ జిల్లా ఎస్పీ సమక్షంలో వీరు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 10 మంది మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు. వీరిలో 14 మంది తలలపై రూ. 68 లక్షల రివార్డు ఉంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... 50 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా లొంగిపోయారని తెలిపారు. వీరి లొంగుబాటులో సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, డీఆర్జీ కీలక పాత్ర పోషించాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పునరావాస చర్యల్లో భాగంగా వీరిలో ఒక్కొక్కరికి రూ. 25 వేల చెక్ లను అందించామని తెలిపారు. వీరు జనజీవన స్రవంతిలో కలిసేందుకు పునరావాసం కల్పిస్తామని చెప్పారు.




# సన్నబియ్యం చరిత్రాత్మకం: సీఎం రేవంత్



గడ్డ ఇది అన్నారు. క్రిష్ణపట్టి ప్రాంతం చైతన్యానికి మారు పేరు, హుజూర్ నగర్, కోదాడ కాంగ్రెస్ కు కంచుకోట అని కార్యకర్తలు నిరూపించారు, రావి నారాయణరెడ్డి ని దేశంలోనే అత్యంత మెజార్టీతో గెలిపించిన గడ్డ నల్లగొండ అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

### ప్రజల ఆకాంక్ష మేరకే

రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు రేషన్‌కార్డులపై సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. నల్లగొండ జిల్లాలో 12 లక్షల ఎకరాల్లో వడ్లు పండిస్తున్నారని, గత ప్రభుత్వం మిల్లర్ల దగ్గర 21 వేల కోట్ల వడ్లను దాచి పెట్టిందని విమర్శించారు. రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం ఇస్తే ఆ బియ్యాన్ని రూ.10లకు మిల్లర్లు కొని తిరిగి రూ.30లకు ప్రభుత్వానికే అమ్ముతున్నారు, దొడ్డు బియ్యం పేదవాడు వండుకుంటలేరు, దళారుల దోపిడి కి గురవుతున్నాయి, అందుకే ప్రతి పేదవాడికి ఆరు కిలోల సన్నబియ్యం ఇవ్వాలని మంత్రి వర్గ సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

### ఆహార భద్రత సోనియమ్మ దయ

సోనియమ్మ అహార భద్రత చట్టాన్ని తెచ్చి పేదవాడి ఆకలి తీర్చిందని, అమ్మ పాత్ర ను సోనియమ్మ పోషించి అహారభద్రత చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు. 80 వేల పుస్తకాలు చదివినోడు, తెలంగాణ గురించి అంతా తెలుసు అని చెప్పినోడు సన్నబియ్యం ఇవ్వలేదు పైగా, వరి వేస్తే ఉరేనని రైతులను భయపట్టారని ఎద్దేవచేశారు. మాజీ ముఖ్యమంత్రి వరి వేయవద్దని, వస్తే ప్రభుత్వం కొనుగోలు చేయదని చెప్పారు కానీ, తన ఎర్రవెల్లి ఫాం హౌస్ లో వెయ్యి ఎకరాల్లో వడ్లు పండించి క్వింటాల్ కు రూ.4,500లకు అమ్మాడు, దళితులు, గిరిజనులు వడ్లు పండిస్తే ఆనాడు కొనేవాడేలేడు కానీ, ఇప్పుడు పేదలు పండించిన ప్రతి గింజ ను మా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. అంతే కాకుండా సన్న బియ్యం పండించిన రైతులకు క్వింటాల్ కు రూ.500లు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. దీంతో నల్లగొండ జిల్లా రైతులు అత్యధికంగా బోనస్ అందిందని చెప్పారు.హెలికాప్టర్ నుంచి నేను చూస్తే చీమలదండు లా, కృష్ణానది ఉప్పొంగిందా అన్నట్లు హుజూర్ నగర్ సభకు జనం వచ్చారు, రైతులను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక ప్రాజెక్టులను తీసుకువచ్చాయి కానీ, పదేండ్లు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్(ఎస్.ఎల్.బి.సి) సొరంగ పనులను పూర్తిగా నిర్లక్షంచేసి పక్కన పెట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. 44 కిలోమీటర్ల సొరంగంలో 34 కిలోమీటర్లు పూర్తయిందని, నల్లగొండ ప్రజలపై బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న కోపం కారణంగానే ఎస్ఎల్బీసీ సొరంగం విషయంలో ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఏది ఏమైనా అతి త్వరలో సొరంగం పూర్తి చేసి నల్లగొండ జిల్లా ప్రజలకు నీటిని అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గత పాలకులు తమ అవినీతి సంపాదన కోసం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కాస్తా కూళేశ్వరం అయిపోయిందని ఎద్దేవచేశారు. ఆ దెబ్బతో ప్రజలు ఇచ్చిన తీర్పునకు ఆపార్టీ అధినేత ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యాడని అన్నారు.

### ప్రాజెక్టుల పూర్తికి మా సంకల్పం

పడాగపడిన ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, మూడేళ్లలో ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష కోట్లు మింగి కట్టిన కాళేశ్వరం కాస్తా కూళేశ్వరం అయ్యిందని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలో కట్టిన ప్రాజెక్టులు లేకున్నా దేశంలోనే అత్యధికంగా వడ్లను పండించిన రికార్డు తెలంగాణ రైతులదని ప్రశంసించారు. తన ఆలోచనలో లోపం లేదని, మంచి సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు సిఎం తెలిపారు.

### వారి అణిచివేత సాగలేదు

నాడు అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం అర్ధరాత్రి నా ఇంటి తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేసినా ప్రజల అండదండలతో తిరిగి ఎనిమిది నెలల్లో మల్కాజిగిరి లోక్ సభ స్థాని నుంచి ఎంపీగా ఎన్నికయ్యానని నాటి సంఘటనలను ప్రజలకు వివరించారు. 2006 లో జడ్పీటీసీ గా రాజకీయం మొదలు పెట్టిన తాను కాంగ్రెస్ పార్టీ ఎంపీగా, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, పిసిసి అధ్యక్షుడిగా పనిచేసి ప్రజల ఆశీర్వాదంతో 2024 లో ముఖ్యమంత్రి అయ్యానని చెప్పారు. శకునం పలికే బల్లి కుడితిలో పడి చచ్చినట్లు గా ఈరోజు బిఆర్ఎస్ వాళ్ల పరిస్థితి ఉందన్నారు.

### రైతుల గుండెల్లో నిలిచేలా%ం

%రైతుల గుండెల్లో ఇందిరమ్మ, సోనియమ్మ పేరు నిలిచేలా ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తున్నట్లు సిఎం తెలిపారు. ధాన్యాని కొన్న మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం, ఇప్పటికే రూ.5కోట్ల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో వేశాం., మిగిలిన 4వేల కోట్ల త్వరలోనే వేస్తామని చెప్పారు.

# గ్రూప్-1 మెయిన్స్ టాపర్లు మహిళలే..

563 గ్రూం-1 ఉద్యోగాల భర్తీకి గతేడాది ఫిబ్రవరి 19న టీజీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 4,03,465 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించింది. జూలై 7వ తేదీన ఫలితాలను విడుదల చేసింది. 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి 31383 మందిని మెయిన్స్ పరీక్షలకు ఎంపిక చేసింది. మెయిన్స్ పరీక్షలు గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించింది. మొత్తం 31,403 మంది పరీక్షలకు హాజరు కాగా.. 21,093 మంది మాత్రమే మొత్తం 7 పేపర్లూ రాశారు. ఈ నెల 10న అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల జాబితాను కమిషన్ విడుదల చేయగా..మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 24 వరకు కమిషన్ అవకాశం కల్పించింది. ఈ ప్రక్రియ పూర్తి కావడంతో అభ్యర్థులు ఏడు పేపర్లలో సాధించిన మొత్తం మార్కుల వివరాలతో కూడిన జీఆర్‌ఎల్‌ను కమిషన్ తాజాగా వెబ్‌సైట్‌లో అందుబాటులోకి ఉంచింది. జనరల్ ఇంగ్లీష్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు మాత్రమే జనరల్ ర్యాంకింగ్ జాబితాలో ఉన్నారు. పేపర్ల వారీగా అభ్యర్థుల మార్కులను కమిషన్ విడుదల చేసింది. అభ్యర్థుల లాగిన్ లో మెమోలు అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు వారి టీజీపీఎస్సీ ఐడీ, హాల్‌టికెట్, పుట్టిన తేదీ, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీల ద్వారా లాగిన్ అయ్యాక పేజీని తెరిచి మెమోను డౌన్‌లోడ్ చేసుకోవాలని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. ఈ మెమోలు ఏప్రిల్ 5వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని కమిషన్ కార్యదర్శి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే జీఆర్‌ఎల్ ఏప్రిల్ 28వ తేదీ వరకు నెలరోజుల పాటు అందుబాటులో ఉంటుందని వివరించారు. ప్రస్తుతం విడుదల చేసిన జీఆర్‌ఎల్ ఆధారంగా త్వరలో 1:2 నిష్పత్తిలో ప్రాథమిక ఎంపిక జాబితాను విడుదల చేయను న్నట్లు కమిషన్ వర్గాలు తెలిపాయి. అలా ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన చేపట్టిన తర్వాత తుది ఎంపిక జాబితాను ప్రకటి స్తారు. అభ్యర్థులు అన్నిరకాల ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు అనెక్జర్%-%6 ప్రకారం నిర్దే శించిన డాక్యుమెంట్లను అందుబాటులో ఉంచుకోవాలని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. ఇలావుం డగా హైకోర్టు ఆదేశాలతో మెయిన్స్ పరీక్షలు రాసిన అభ్యర్థుల (స్పోర్ట్స్ కోటా విషయంలో 20 మంది కోర్టును ఆశ్రయించారు) వివరాలను విడుదల చేయలేదు. లాగిన్ విషయంలో అభ్యర్థులకు ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే కమిషన్ టెక్నికల్ డెస్క్‌ను 040%-23542185, 040-%23542187 ఫోన్ నంబర్లలో లేదా 'హెల్ప్‌డెస్క్(ఎట్)టీఎస్‌పీఎస్సీ. జీఓవీ.ఇన్'లో సంప్రదించవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది.

# నా సంకల్పమేదీ విఫలం కాలేదు

## తెలంగాణ రైజింగ్ లక్ష్యాన్ని కూడా సాధిస్తా..

## రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలన్న సంకల్పం విజయవంతమవుతుందని ఆశిస్తున్నా

## మా ప్రయత్నాలు అడ్డుకుంటే ఆగిపోతాయని అనుకునేవారిపై కఠినంగా వ్యవహరిస్తాం

## ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: తమ ప్రభుత్వ ఆలోచనల్లో స్పష్టత ఉందని. సంకల్ప బలం ఉంటే దేవుడు కూడా సహకరిస్తాడన్న సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. తన జీవితంలో సంకల్పించిన లక్ష్యం ఏదీ ఇప్పటివరకు విఫలం కాలేదన్నారు. తెలంగాణ రైజింగ్ 2050 లక్ష్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలన్న సంకల్పం కూడా విజయవంతమవుతుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ, పర్యాటక సాంస్కృతిక శాఖలు సంయుక్తంగా రవీంద్రభారతిలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం మాట్లాడారు.

### పెట్టుబడుల నగరంగా ఫ్యూచర్ సిటీ

'తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలబెట్టేందుకు మా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుంది. తెలంగాణ రైజింగ్ నినాదాన్ని నిజం చేస్తూ దేశంలో తెలంగాణ ఓ వెలుగు వెలిగేలా చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగు రోడ్డు, ఫ్యూచర్ సిటీ.. లాంటి కీలక నిర్ణయాలతో హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడేలా మారుస్తాం. మన ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ ఆ ఆలోచనకు నమూనాగా నిలవబోతుంది. ఇది జనావాస యోగ్యానికే పరిమితమయ్యే నగరం కాదు. ఉద్యోగ, ఉపాధి కల్పన సంక్షేమ పథకాల అమలుకు నిధులు కావాలంటే ఆ నగరానికి పెట్టుబడులు భారీగా రావాల్సి ఉంది. ఆ పెట్టుబడులతో రాష్ట్ర ఆదాయం పెరగాల్సి ఉంది. అందుకే ఆ నగరం జనావాసాలకే పరిమితం కాకుండా ఓ పెట్టుబడుల నగరంగా రూపు దిద్దుకుంటుంది..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

### అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తాం..

'అభివృద్ధి పథకాలకు సంబంధించి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు ప్రజల నుంచి నూరు శాతం మద్దతు వస్తుందని మా ప్రభుత్వం అనుకోవటం లేదు. దేవుళ్ల ఆరాధన విషయంలోనే భిన్నాభిప్రాయాలుండే సమాజం నుంచి.. ప్రభుత్వ నిర్ణయాలకు పూర్తి ఆమోదం ఆశించలేం. కానీ మెజారిటీ ప్రజల సంక్షేమం కోసం మేం తీసుకునే చర్యలు అడ్డుకుంటే ఆగిపోతాయని అనుకునేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రజల నుంచి మాకు సూచనలొస్తున్నాయి. కాబట్టి వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తాం..' అని రేవంత్ అన్నారు.

### ఉగాది పచ్చడి లాగానే భట్టి బడ్జెట్

'ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ కూడా షడ్రుచుల ఉగాది పచ్చడి లాగానే ఉంది. తీపి ఉంది, పులుపు ఉంది, కారం ఉంది. కాస్తోకూస్తో ఉప్పు కూడా ఉంది. కొన్ని అంశాల్లో స్వేచ్ఛగా నిధులిచ్చారు. కొన్నింటి విషయంలో తప్పనిసరి నియంత్రణ పాటించారు. ఉద్యోగ ఉపాధి, పరిశ్రమలు, వ్యవసాయం, విద్య వైద్యం తదితరాలకు మెరుగ్గా నిధులిచ్చారు. బడ్జెట్ కేటాయింపులు అమలు కావాలంటే, రాష్ట్రానికి పెట్టుబడులు రావాలి. అది జరగాలంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు స్థిరంగా ఉండాలి. అసాంఘిక శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### పేదలు సన్న బియ్యం కోరుకుంటున్నారు..

నేను, భట్టి జోడెద్దుల్లా రాష్ట్రాన్ని పురోగమన పథంలోకి తీసుకెళ్లేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటాం. గతంలో పండుగ పూట మాత్రమే తెల్లన్నం చూసే భాగ్యం పేదలది. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి రూ.1.90కే, తర్వాత ఎన్టీఆర్ రూ.2కే కిలోబియ్యం ఇచ్చి కొంత మార్పు తెచ్చారు. సోనియాగాంధీ ఆధ్వర్యంలో ఆహారభద్రత చట్టం వచ్చాక ఇప్పుడు పేదలు శ్రీమంతుల తరహాలో సన్న బియ్యం తినాలని కోరుకుంటున్నారు. వారికోసం హుజూర్‌నగర్‌లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వంతో పాటు గవర్నర్, ఎన్నికల వ్యవస్థ, న్యాయవ్యవస్థ, పార్టీలు, ప్రజా సంఘాలతో సత్సంబంధాలు కొనసాగిస్తాం. ఎక్కడైనా లోపాలుంటే సరిదిద్దుకుంటూ ముందుకు సాగుతాం. రాష్ట్ర ప్రజలందరికీ విశ్వావసు ఉగాది శు భాకాంక్షలు..' అని సీఎం అన్నారు.

### ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాభివృద్ధి: భట్టి

అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాదు, ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ఎంపీలు మల్లు రవి, అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, అద్దూరి లక్ష్మణ్‌కుమార్, శంకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. ఇలావుండగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వా మి దేవస్థానం నూతనంగా రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. యాదగిరి క్షేత్ర ముఖ్య అర్చకులు మంగళగిరి నర్సింహమూర్తిని ఉగాది పురస్కారం, అవార్డుతో సన్మానించారు.



## పద్మశాలి సేవా సంఘం

## అల్లిపూర్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 30

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో పద్మశాలి సేవా సంఘం భవనంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుల చేత సంయుక్త కార్యదర్శి అనుమల్ల మల్లేశంకు ఘనంగా సన్మానం చేసి, ఉగాది పచ్చడి వితరణ జరిగింది. సాయంత్రం పంచాంగ శ్రవణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు సిరిపురం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు పోతు సత్యం, కోశాధికారి పొట్ట వత్తిని నాగభూషణం, మోర వెంకటేశ్వర్లు, శివకుమార్, నామని శేఖర్, సిరిపురం రాజ్ కుమార్, మహేష్, ఆనంద్, బొమ్మ కంటి రఘు, ఉమేష్, అనుమల్ల రాజ్ కుమార్, బొమ్మ కంటి ధర్మపురి, అనుమల్ల శంకర్, పద్మశాలి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చెన్నకేశవ నాథ ఆలయంలో పంచాంగ శ్రవణం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 30జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆలయ అర్చకులు సతీష్ శర్మ సమక్షంలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని పండితులు మునుగోటి సత్యనారాయణ శర్మ, మునుగోటి సాయి సుధీర్ శర్మ లు వినిపించారు. ఈ సందర్భంగా విశ్వా వసు నామ తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మనోహర్, తాజా మాజీ కౌన్సిలర్లు, తురగ శ్రీధర్ రెడ్డి, అల్లకొండ మహేష్, కన్నాక మహేందర్, మారంపెల్లి సాయికుమార్, గుడికోట ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీధర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహేందర్, సంయుక్త కార్యదర్శి సంకోజ అశోక్, నాయకులు మచ్చ నారాయణ, ఎలిగేటి అనిల్, శ్రీరాముల సత్యనారాయణ, బాపురపు నర్సయ్య, కడుకుంట్ల నరేష్, ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ గంగాధర్, నిరంజన్, రాకేష్ నాయక్, ఇమ్మడి విజయ్ లతో పాటు గ్రామ పెద్దలు నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుండంపల్లి వెంకన్న సేవలో జువ్వాడి బ్రదర్స్

## గుడి దగ్గర సిసి రోడ్ , డివైడర్ నిర్మాణం పూర్తి



వార్త మిర్రర్ ప్రతినిధి మార్చి 30 :గుండంపల్లి గ్రామ ప్రజల ఆకాంక్షలను ఎల్లవేళలా జువ్వాడి కుటుంబం నెరవేరుస్తూ గ్రామ ప్రజల మనసులలో చిరస్మరణీయ స్థానాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూనే ఉంటుంది. ఆనాడు జువ్వాడి రత్నాకర్ రావు గుండంపల్లి గ్రామ ప్రజల కష్టాలను చూసి గుండం పెల్లికి రోడ్డు వేసి బస్సు రప్పించారు. 30 ఏళ్లుగా గ్రామ ప్రజల గుండెల్లో ఉన్నారు. ఇప్పుడు వారి తనయులు నర్సింగరావు, కృష్ణారావు, శేఖర్ రావు గుండంపల్లి గ్రామానికి ఏఎంసీ చైర్మన్ పదవి ఇచ్చారు. పదుల సంఖ్యలో సిసి రోడ్లు గత ప్రభుత్వం పూర్తి చేయకుండా వదిలేసిన మల్లాపూర్ రోడ్డు పూర్తి చేయించి కోరుట్ల నుండి ఖానాపూర్ గుండంపల్లి, మల్లాపూర్ మీదుగా ప్రత్యేక బస్సు గురించి మంత్రితో మాట్లాడడం జరిగింది. ప్రత్యేక నిధులతో గుండంపల్లి గ్రామ వెంకటేశ్వర స్వామి గుట్ట దగ్గర సిసి రోడ్డు, డివైడర్ ను నిర్మాణం చేసి గుండంపెల్లి గ్రామ ప్రజల గుండెల్లో రాబోయే 20 ఏళ్ల వరకు స్థానం సంపాదించారు. పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ జువ్వాడి బ్రదర్స్ కి ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇకముందు కూడా గ్రామ అభివృద్ధికి జువ్వాడి బ్రదర్స్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారని ప్రజలు, కార్యకర్తలు ఆశిస్తున్నారు. ఏఎంసీ చైర్మన్ బాధ్యతను స్వీకరించిన అంతడుపుల పుష్పలత నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నాసం రాజా తిరుపతి ముందుండి ఈ పనులు అన్నింటిని పూర్తి చేయించారు. వీరితోపాటు లక్ష్మారెడ్డి, దేవయ్య, కొమురయ్య , బుచ్చిరెడ్డి, మేర చిన్న అంజయ్య, గుర్రపు సతీష్, సంకోజి రాజేందర్, గంగాధర్, పత్తేపు శ్రీనివాస్, నీరటి రాజేందర్, మిద్ద అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## దేశాన్ని ఏకం చేసే శక్తియే నరేంద్ర మోడి- తల్లోజు ఆచారి

కల్వకుర్తి మార్చ్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:- భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ మానస పుత్రిక అయినటువంటి మన్ కీ బాత్ 120వ కార్యక్రమం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు దేశవ్యాప్తంగా ప్రతి బూతులో మన్ కి బాత్ కార్యక్రమాన్ని లైవ్లో వీక్షించాలని జాతీయ పార్టీ ఆదేశాల మేరకు కల్వకుర్తి తాలూకాలోని తిమ్మరాశి పల్లి గ్రామంలో 84వ బూతులో కల్వకుర్తి పట్టణ దళిత మోర్చా అధ్యక్షులు పానుగంటి శివకుమార్ నివాసంలో జరిగినటువంటి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ముఖ్యఅతిథిగా పాల్గొని వీక్షించారు.ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమంతో దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు ఎంతో చేరువయ్యారు అని అన్నారు ప్రపంచంలో ఇంతవరకు ఏ దేశ నేత కూడా ఇలాంటి కార్యక్రమం నిర్వహించలేదని తెలియజేశారు.ప్రజల మనసును గెలుచుకోవడంలో నరేంద్ర మోడీది ప్రత్యేకమైన వ్యక్తిత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొగిలి దుర్గాప్రసాద్,సూర్య కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్,బోడ నరసింహ,నరేడ్ల శేఖర్ రెడ్డి, గన్నోజు బాబిదేవ్,మట్ట నరేష్ గౌడ్,పెద్దారి విజయ్, దన్నోజు నరేష్ చారి,పెద్దారి పర్వతాలు, వాకిటి శ్రీకాంత్,మహేష్ సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారాలు నంది అవార్డ్-2025 అందుకున్న కొర్ర కిషన్ నాయక్

**శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో 24 క్రాఫ్ట్స్ ఫిలిం ఫెస్టివల్ వారు సత్కారం**

**స.హ. చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపకులు , రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్**




దేవరకొండ మార్చి 30 వార్త మిర్రర్ :ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించి పరిపాలన వ్యవహారాలలో గోప్యాతను నివారించే ప్రభుత్వ పాలనా విధానాలను ప్రజల ముందు ఉంచేందుకు పౌరులకు కల్పించిన అద్భుత అవకాశమే సమాచార హక్కు చట్టం, సమాచారాన్ని ఇవ్వడం ప్రభుత్వం బాధ్యత అయితే సమాచారాన్ని పొందడం కూడా పౌరుల యొక్క హక్కు అని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపక%ు%రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం కొత్త తండా కు చెందిన కొర్ర కిషన్ నాయక్ కు శనివారం నాడు హైదరాబాదు నాంపల్లిలోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపకులు %ు% రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ కు 24 క్రాఫ్ట్స్ ఫిలిం ఫెస్టివల్ %ు% ఉగాది పురస్కారాలు అవార్డు-2025 ను సొసైటీ ఫౌండర్%ు%చైర్మన్ సినిమా యాక్టర్ల చేతులు మీదుగా నంది అవార్డును అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజ పరిరక్షణ కోసం సమాజంలోని సామాన్య ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రశ్నించే అధికారం ఉండాలన్న ఆకాంక్షతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల కోసం ప్రశ్నిస్తూ ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి ప్రజల కోసమే పని చేయాలని ప్రజల కోసమే చట్టాలు రూపొందించబడ్డాయని అని ప్రజల కోసమే తాను పనిచేస్తున్నాన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమాచార హక్కు చట్టం పై 10 సంవత్సరాలుగా అవగాహనా కలిపిస్తూ,సోషల్ వర్కర్ గా పనిచేస్తూ నవ శకానికి నాంది పలుకుతూ సరికొత్త ఆలోచనలతో ప్రజల సమస్యల పరిష్కారానికై పాటుపడుతూ కులమతాలకు అతీతంగా రాజు బీద తేడా చూపక నిజాన్ని నిగ్గు తేల్చడానికి ముందుకెళ్తున్నామని అని ఆయన అన్నారు.ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారితనంగా పారదర్శకంగా ఉండాలని పార్లమెంటు ద్వారా సమాచార చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ప్రజాస్వామ్య భారతదేశంలో సమాచారం తెలుసుకునే హక్కు సామాన్యుని రాజ్యాంగబద్ధమైన హక్కుగా పరిగణిస్తూన్న సందర్భంలో భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టంపై ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈ అవార్డుతో నాకు మరింత బాధ్యత పెరిగిందని ఈ అవార్డు స్ఫూర్తితోనే మరింత ముందుకెళ్తూ ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తానని ఆయన పేర్కొన్నారు.



## ప్రముఖ మసీదుల ప్రాంగణాల్లో ముందు


## జాగ్రత్త చర్యల్లో భాగంగా బాంబు స్కాడ్ తనిఖీలు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ కమిషనరేట్ పరిధిలో మతసామరస్యం కోసం అధికారులు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రంజాన్ పండుగ సందర్బంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థనల వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అన్ని ప్రముఖ మసీదుల ప్రాంగణాల్లో వాహనాల నంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వారి ఆదేశాల మేరకు ఈరోజు భువనగిరి స్టేషన్ పరిధిలో, యాదగిరిగుట్ట పై, మరియు వివిధ రద్దీ ప్రదేశాలలో సి ఏ ఆర్ భువనగిరి బృందం మరియు సరూర్ నగర్ దర్గా, ఉప్పల్ మునిసిపల్ గ్రౌండ్, బాలాపూర్ దర్గా వంటి పలు ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా యాంటీ సబోటేజ్ చెక్ టీమ్ మరియు డాగ్ తో అధికారులు తనిఖీలు చేయడం జరిగింది.

## పద్మనాయక యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక





వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 30

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ పద్మనాయక యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా బొజ్జ శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి గా కొండపలుకుల రాజు రావు, ఉపాధ్యక్షులు గా కట్ట రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శిగా మిట్టపల్లి అజిత్ రావు, కోశాధికారిగా ద్యావనపల్లి వేణు రావు, ప్రచారకార్యదర్శిగా పునుగోటిగంగారావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



**రంజాన్ పండగ సందర్భంగా.. ముస్లిం సోదర సోదరిమణులందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు... జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 30.... మానవళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని అత్యంత భక్తి ప్రవృత్తులతో జరుపుకోవాలని గంగా జమునా తెహజీబ్ సంస్కృతిని ప్రతిబింభించేలా ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరి మణులకు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పవిత్ర రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.






పాదాదారులకు మజ్జిక పంపిణీ చేస్తున్న కమ్మవారి సేవా సంఘం నాయకులు

## కమ్మవారి సేవాసంఘం వారి ఆధ్వర్యంలో తార్నాక ప్రధాన రోడ్డులో మజ్జిగ పంపిణీ కేంద్రం ప్రారంభం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 30 : తార్నాక కమ్మ వారి సేవ సంఘం అధ్యక్షులు వల్లభనేని వీరభద్రయ్య అధ్వర్యంలో తార్నాక ప్రధాన రోడ్డుపై ఆదివారం వేసవి మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. కమ్మవారి సేవా సంఘం నాయకురాలు మన్నె నాగమల్లేశ్వరి, అడుసుమిల్లి చిట్టివీరయ్య, లాట్రగడ్డ నరేంద్ర బాబు, మాదాల రాధకృష్ణ, తోటకూర చంద్రమోళయ్య, మజ్జిగ వంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కిలారి చరణ్, సురేష్ ప్రసాదాలకు, మజ్జిగకు విరాళాన్ని అందజేశారు. నల్లూరి శివరాం ప్రసాద్, కనకమేడల రాంబాబు, ఇస్మాయిల్ రెడ్డి, వీరమాచినేని రమేష్ బాబు, వరిటాల విజయకుమార్, కావూరి నరసింహారావు తదితర వంటి ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు వసల సుశీల, సుధా రాణి, సుధా, శ్రీవాణి, కుమారి, శ్రీహరి, వెంకట రత్నం, నాగేశ్వర రావు, హరిబాబు వంటి ఇతర మిత్ర బృందం పాల్గొని సేవలను అందించారు.



## లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

## శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 30... లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది పండుగ వేడుక సందర్భంగా శాంతినగర్ ఆర్యవైశ్య సంఘం భవనంలో శ్రీ విశ్వ వసు నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. సంతోష్ కుమార్ ఆచార్యులచే పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఎంతో ఆసక్తిగా పంచాంగ శ్రవణమును వీక్షించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం లాలాపేట అధ్యక్షులు మడిపడిగ శ్రీనివాస్ గుప్తా, గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్తా, ప్రధాన కార్యదర్శి పందిరి సాంబశివరావు గుప్త, కోశాధికారి ఎనిశెట్టి భాస్కర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.




## ఇంద్ర పార్క్ లో ఘనంగా ఉగాది వేడుకలు...

## ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్ దంపతులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 30.... ఉగాది పండుగను పురస్కరించుకుని, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, ఇంద్ర పార్క్ లోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "శ్రీ విశ్వ వసునామ ఉగాది" వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వేడుకలలో భాగంగా పంచాంగ శ్రవణం చేయడం ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వాకింగ్ అసోసియేషన్ సభ్యులకు నూతన ఐడీ కార్డులను అందజేశారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ,"ఇంద్ర పార్క్ లో ఉగాది వేడుకలను జరుపుకోవడం చాలా ప్రత్యేకమైన అనుభవమని ఈ పండుగ ప్రతి ఒక్కరికీ శాంతి, ఆనందం, అభివృద్ధిని అందించాలని ఆకాంక్షిస్తున్నాను," అని అన్నారు.వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ కుమారి రచన శ్రీ, ఇంద్ర పార్క్ వాకింగ్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# హిందూ కుటుంబ జీవన విధానం ప్రపంచానికే ఆదర్శం...విచ్ఛిన్నానికి విధర్మీయుల కుట్ర.

## సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత ప్రముఖ్ అప్పాల ప్రసాద్ జీ





వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 30

హిందూ కుటుంబ జీవన విధానం ప్రపంచానికే ఆదర్శమని, ఈ కుటుంబ జీవన విధానంలో సనాతన ధర్మం నిక్షిప్తమై వున్నదని, ఈ ఆదర్శవంతమైన కుటుంబ వ్యవస్థను విచ్ఛిన్నం చేయడం ద్వారా సనాతన ధర్మం భారతదేశంలో లేకుండా చేసే కుట్ర విదేశీయులు, విధర్మియులు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని సామాజిక సమరసత ప్రాంత ప్రముఖ్ అప్పాల ప్రసాద్ జీ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరులో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ విశ్వావసు నామ ఉగాది హిందూ నుతన సంవత్సర ఉత్సవానికి వారు ప్రధాన వక్తగా పాల్గొని మార్గదర్శనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హిందువుల కట్టుబొట్టు, వేషాధారణ, ఆచార వ్యవహారాలలో శాస్త్రీయత, సైన్స్ దాగివుందని అన్నారు. అమెరికాలో క్రైస్తవ కుటుంబంలో పుట్టిన మార్గరేట్ సైతం హిందూ కుటుంబ జీవన విధానానికి ఆకర్షితురాలై హిందూ ధర్మం స్వీకరించి సోదరి నివేదితగా పేరు మార్చుకుని మన దేశంలోనే వుండి మహిళల సాదికరతకు కృషి చేసినదని అన్నారు. ప్రస్తుతం ఉన్నత చదువుల పేరుతో మార్కులు గ్రేడింగ్ చూస్తున్నారే తప్ప బొట్టు పెట్టుకోవడంలో, గాజులు వేసుకోవడంలో, దేవుడి పట్ల ఆధ్యాత్మికత కలిగివుండడంలో, దుస్తులు వేసుకోవడంలో జాగ్రత్తలు తీసుకోకపోవడంలో తల్లిదండ్రులు చెప్పకపోవడంతో, ఆచరణాత్మకత లేకపోవడంతో లవ్ జిహాద్ లాంటి వాటికి ఆకర్షితులౌతున్నారని, ఇకనైన ఇది తల్లిదండ్రులు గమనించి సభ్యత సంస్కారాలు ఆచరిస్తూ ఆచరింపజేయాలని సూచించారు. హిందువులలో అనైక్యత, నేనొక్కడినే అనే భావన ఉండడంతో మనము మనది అనే భావన లేకపోవడంతోనే ఈదేశం వేయి సంవత్సరాలు వీదేశీయుల చేతులో మ్రగ్గినదని అన్నారు. ఉగాదినాడు ఉదయించిన డాక్టర్ జీ వీటన్నింటిని గమనించి హిందుల ఐక్యతకై, సనాతన ధర్మ పరిక్షణకై 1925 విజయదశమి రోజున ఐదుగురు బాల స్వయంసేవకులతో సంఘాన్ని స్థాపించి నిత్య శాఖ మాధ్యమంగా హిందూజాగరణ, సంఘటన మంత్రాన్ని అందించారరి అది ఇంతింతై వటుడింతై అన్నట్లుగా విశ్వవ్యాప్తంగా శాఖలు నడుస్తున్నాయని, దీని ద్వార జాతీయ భావాలు కలిగిన వ్యక్తినిర్మాణం జరుగుతుందని అన్నారు. సంఘం వంద సంవత్సరాలు పూర్తి చేసుకొని శతాబ్ది ఉత్సవాలు జరుగుచున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో భారతదేశం విశ్వగురు స్థానం చేరుకుంటుందని ఆ దిశగా హిందులందరు రోజు కొక గంట నిత్యశాఖలలో పాల్లోని సంఘటితమై స్వియరక్షణ తద్వారా సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. రాయికల్ లో ఆర్. ఎస్. ఎస్. జిల్లా ప్రచారక్ లోకేష్ జీ, మహితాపూర్, కుమ్మరిపల్లి లో జిల్లా ధర్మజాగరణ ప్రముఖ్ వేముల రాంరెడ్డి, రామాజీపేట్ లో ఖండ సంపర్క్ ప్రముఖ్ పందిరి లక్ష్మీ నర్సయ్య, తాట్లవాయిలో జిల్లా సహశారీరక్ ప్రముఖ్ నూతికట్ల సత్యం లు ఆయా గ్రామాల్లో సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, తాటిపల్లి గోశాల ప్రముఖ్ డాక్టర్ తురగ రాజరెడ్డి, ఖండకార్యకారిణీ దొంగ జితేందర్ రెడ్డి, తోపారపు రవీందర్, కుర్మ మల్లారెడ్డి, ఎద్దండి రాజురెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్, మామిడాల లక్ష్మీ నారాయణ, ఆలూర్ మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, మాజీ ఎంపిటీసి లాల్ చావ్ల రాజేష్ యాదవ్, సద్ది మహిపాల్ రెడ్డి, ఉదుత రవి, లింగారెడ్డి, శ్రీనివాస్, లక్కం రాజు, మెక్కొండ రాజశేఖర్ ఆయాగ్రామాలకు సంబందించిన బాధ్యులు, స్వయం సేవకులు తదితరులు పాల్లొన్నారు.



## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 30

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం అధ్యక్షుడు నాగిళ్ల రామచంద్రం ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా వేద పండితులతోటి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడ పంపిణీ చేయడం జరిగినది. ఉగాది అంటే అందరికీ గుర్తొచ్చేది ఉగాది పచ్చడి. ఆరు రుచుల కలయికతో ఉండే ఈ పచ్చడి తెలుగు వారందరికీ ఎంతో ప్రత్యేకం. తీపి, కారం, పులుపు, వగరు, చేదు, ఉప్పు అనే షడ్రుచుల కలయిక జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలు, మంచి, చెడుల గురించి వివరిస్తుంది. ఈ పచ్చడిలో చెరకు, అరటిపండ్లు, మామిడికాయలు, వేపపువ్వు, చింతపండు, జామకాయలు, బెల్లం వంటి వాటిని తప్పనిసరిగా వాడతారు. అదే విధంగా ఉగాది రోజునే పంచాంగ శ్రవణం, గోపూజ, ఏరువాక ఆచారాలను పాటిస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్ , ఉపాధ్యక్షుడు ఉదరి శ్యాంసుందర్, ఉష్కాగుల శ్రీనివాస్, చింతల ప్రభాకర్ రెడ్డి, సంస్కృతిక కార్యదర్శి ఎలక రాజు మల్లేష్, ప్రచార కార్యదర్శి తూర్పునూరి నరసింహ గౌడ్, ఆరుట్ల లింగస్వామి,కార్యవర్గ సభ్యులు చేవగోని మహేష్ గౌడ్, నకరికంటి శ్రీశైలం, గట్టు పవన్, నల్ల గణేష్, అన్నబోయిన గోవింద్ రాజ్, కాసుల వెంకటేశం గౌడ్, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చేవగోని రమేష్ గౌడ్, ఉదరి మహేష్,కానుగు నరసింహా, పంతులు సంతోష్ శాస్త్రి, భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి కి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రవీణ్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 30... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.ఆర్ ప్రవీణ్ కుమార్ ఉగాది పండుగను పురస్కరించుకొని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభ రెడ్డిని వారి నివాసం లో మర్యాదపూర్వ కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.




## వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో పంచాంగ ఆవిష్కరణ

దేవరకొండ మార్చి 30 వార్త మిర్రర్ :వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సర ఉగాది శ్రీ విశ్వవసు నామ సంవత్సర పంచాంగం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణమునందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ఆవిష్కరించిన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ 104 ఏఐపీసీ లు లకుమారపు మల్లయ్య సుకన్య, బెల్లిదే మాధవి రవీందర్,గోవిందు కొండయ్య శైలజ డిస్టిక్ చైర్మన్ అర్థం రమేష్ డిస్టిక్ సెక్రెటరీ నీలా సంజీవ కుమార్ ఆర్ఎఫ్సి ఆలంపల్లి పద్మ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చేదళ్ళ వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు మరియు అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తప్పకుండా పాల్గొనగలరని మనవి.ఇట్లు వాసవి క్లబ్ దేవరకొండ అధ్యక్షులుసముద్రాల సహదేవ్ కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులులి కోశాధికారి ఇడుకుల పుల్లయ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గుమ్మడవెల్లి మహాలక్ష్మ కార్యదర్శి వీరమల్ల భాగ్యమ్మ కోశాధికారి శిలా చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఉగాది పండగ వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 30

తెలుగు నూతన సంవత్సరం విశ్వా వసునామ సంవత్సరం ఉగాది పండగ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ధర్మకర్తల ఆధ్వర్యంలో వేద పండితులు సుధాకర్ శర్మ చే పంచాంగ శ్రవణం ఉగాది పచ్చడి భక్షాలు భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా శ్రీరామనవమి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఏప్రిల్ 6వ తేదీ జరగనున్న సందర్భంగా కరపత్రిక విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,సుర్వి నరసింహా గౌడ్,ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం,వర్కాల వెన్నెల రవి గౌడ్, మంచికంటిభాస్కర్,గుజల సురేందర్ రెడ్డి, దాచేపల్లి ప్రకాష్ గుప్తా,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షులు కల్పన, మునుకుంట సత్యనారాయణ గౌడ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,బొబ్బిళ్ళ శ్రీరాములు,వర్కాల రాము గౌడ్,తాడూరు పరమేశ,పస్తం గంగ రాములు,వడ్డగాని నరసింహ గౌడ్,బొబ్బిళ్ళ రాజేందర్,కొసనం రామిరెడ్డి,ఉప్పల కృష్ణ గుప్తా, గోశిక బాల నరసింహ,కాసుల వెంకటేశం గౌడ్, చింతల తిరుమల్ రెడ్డి,వీరమల్ల యాదయ్య గౌడ్, మునుకుంట్ల జంగయ్య గౌడ్,పాశం రామాంజనేయులు, బండమీది ఎల్లయ్య,నల్ల పర్వతాలు యాదవ్,జక్కర్తి శేఖర్,ఉడుగు శ్రీశైలం గౌడ్,తూర్పునూరి రవి గౌడ్,సురవి మహేష్ గౌడ్, ఆలయ అర్చకులు రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు..



## చట్ట ప్రకారం మీ దగ్గర ఎంత బంగారం ఉండొచ్చు.. ఈ లిమిట్ దాటితే జప్తు చేస్తారు జాగ్రత్త

ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. వ్యక్తుల వద్ద ఉండే బంగారంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. లిమిట్‌కు మించి బంగారం ఉంటే మాత్రం.. దానికి లెక్కలు చూపించాల్సి ఉంటుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961లోని 132 సెక్షన్ ఈ విషయాన్ని సూచిస్తోంది. ఇన్కమ్ ట్యాక్స్ అధికారులు సోదాలు నిర్వహించినప్పుడు.. మీ వద్ద పరిమితికి మించి గోల్డ్ లభిస్తే.. అవి ఎలా వచ్చాయో లెక్కలు చూపించాలి. అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు సబ్మిట్ చేయాలి. వారసత్వంగా సంక్రమించిన నగలైతే.. గిఫ్ట్ రూపంలో వచ్చిన డాక్యుమెంట్స్ కూడా ఇవ్వాలి. లేదంటే జప్తు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.మన దేశం ప్రజలు బంగారు ప్రియులు. బంగారు ఆభరణాలను ఎక్కువగా ఇష్టపడుతుంటారు. ఆర్థిక స్థోమతకు తగ్గట్టుగా నగదును పొదుపు చేసుకుని మరీ పసిడిని కొనుగోలు చేస్తుంటారు. పండగలు, పెళ్లిళ్లు ఇలా శుభకార్యం ఏదైనా బంగారం కొంటూనే ఉంటారు. బంగారాన్ని ఓ హోదాగా భావించి ఒంటి నిండా బంగారు ఆభరణాలతో ముస్తాబు అవుతారు. ఎక్కడికెళ్లినా సరే బంగారం ఉండాల్సిందే. అయితే బంగారం గురించి కొన్ని నిజాలు తెలుసుకుందాం? అసలు మీరు ఒంటినిండా బంగారం వేసుకుంటున్నారు కదా అది ఎంత వరకు మీ దగ్గర ఉండాలో అన్న విషయం ఎవరికైనా తెలుసా? మోతాదుకి మించి బంగారం మీ వద్ద ఉంటే ఏం జరుగుతుందో తెలుసా?బంగారం గురించి ఇలాంటి విషయాలు చాలా మందికి తెలియదు. అందులో చట్ట ప్రకారం ఒక వ్యక్తి దగ్గర ఎంత బంగారం ఉండాలి? పరిమితిని మించి ఉంటే ఏం జరుగుతుంది? భారతదేశంలో ఆదాయపు పన్ను చట్టం ప్రకారం వ్యక్తుల వద్ద ఉండే బంగారంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు సోదాలు నిర్వహించినపుడు మీ వద్ద పరిమితికి మించి బంగారం ఉంటే ఎలా వచ్చిందో చెప్పాల్సిన అవసరం ఉంటుంది.పరిమితికి మించి ఉంటే ఆధారాలు : చట్టం ప్రకారం మహిళలు, పురుషులు బంగారం సమానంగా కలిగి ఉండరాదు. పెళ్లయిన మహిళ తన వద్ద 500(50 తులాలు) గ్రాములు, వివాహం కాని మహిళలు 250(25 తులాలు) గ్రాములు బంగారం కలిగి ఉండొచ్చు. మగవారికి వివాహమైనా, అవివాహితుడైనా 100(10 తులాల) గ్రాముల వరకే కలిగి ఉండాలి. ఈ పరిమితులకు మించి పసిడి ఉంటే సరైన ఆధార పత్రాలు చూపించాలి. ఆదాయ మార్గాలను రుజువు చేయాల్సిన అవసరం ఉంటుంది. సరైన ఆధారాలు చూపించకుంటే పరిమితికి మించి ఉన్న బంగారాన్ని ఆదాయపు పన్ను అధికారులు జప్తు చేసే అవకాశం ఉంటుంది. సో ఇక నుంచి బంగారం కొనడం మాత్రమే కాదు.. ఎంత మేరకు బంగారాన్ని కొనుగోలు చేసి ఒంటి మీదగానీ, ఇంట్లో గానీ దాచుకోవచ్చో తెలుసుకోండి. మీరు బంగారం తీసుకున్నప్పుడు షాపువాడు కచ్చితంగా రశీదు ఇస్తాడు. అది ఎప్పుడూ జాగ్రత్తగా మీ వద్ద ఉంచుకుంటే మేలు.



## దేశంలో ఏసీలకు పెరుగుతున్న డిమాండ్.. పాత ఏసీల గుడ్‌బై చెప్పేలా కొత్త పాలసీ?

భారతదేశంలో ప్రస్తుతం ఎండలు దంచికొడుతున్నాయి. మధ్యాహ్న సమయంలో ప్రజలు ఎండదెబ్బకు బయటకు రావాలంటే భయపడుతున్నారు. అయితే ఇటీవల కాలంలో చాలా మంది ప్రజలు మండుతున్న ఎండల నుంచి రక్షణకు ఎయిర్ కండిషనర్స్ (ఏసీ)లను ఆశ్రయిస్తున్నారు. గతంలో సంపన్న వర్గాలకే పరిమితమైన ఏసీలు నేడు మధ్యతరగతి ప్రజల ఇళ్లల్లో కూడా కనిపిస్తున్నాయి.సాధారణంగా ఎలక్ట్రానిక్ వస్తువులు అంటేనే కొన్ని రోజులకు పాడైపోతాయి. అయితే వేసవి ప్రారంభానికి ముందు చాలా మంది పాత ఎయిర్ కండిషనర్‌ను మారుస్తూ ఉంటారు. అయితే ఇలా మార్చాలనుకునే వారికి ప్రభుత్వం ప్రత్యేక పథకం ప్రవేశపెట్టే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మీ వద్ద ఎనిమిది సంవత్సరాల కంటే పాత ఏసీ ఉంటే కొత్తది కొనడం ద్వారా మీరు కొంత ప్రయోజనం పొందవచ్చు. పాత ఏసీలను ఇంధన సామర్థ్యం గల 5-స్టార్ రేటింగ్ ఉన్న మోడళ్లతో భర్తీ చేయడానికి ప్రభుత్వం ప్రోత్సాహక పథకాన్ని పరిశీలిస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రతిపాదన విద్యుత్ మంత్రిత్వ శాఖ నుంచి వచ్చింది. అలాగే ఈ స్కీమ్ ఇంచుమించు వాహన స్క్రాప్ విధానంలా ఉంటుంది. ప్రోత్సహకాలు ఇవేవినియోగదారులు తమ పాత ఏసీలకు రీసైక్లర్లకు విక్రయించి, సర్టిఫికెట్ పొందవచ్చు. అలాగే కొత్త 5 స్టార్ ఏసీలను కొనుగోలు చేయడం ద్వారా ప్రయోజనాన్ని పొందవచ్చు.ఏసీ తయారీ కంపెనీల నుంచి ఎక్స్ఛేంజ్ డిస్కౌంట్లను ఇవ్వవచ్చు.విద్యుత్ బిల్లులపై తగ్గింపులు కూడా పొందవచ్చు.ఈ పథకం నాన్-స్టార్ ఏసీలను బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ 5 స్టార్ మోడళ్లతో భర్తీ చేయడం ద్వారా విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ స్కీమ్ 5 స్టార్ ఏసీల కొనుగోలును పెంచుతుంది. బ్లూ స్టార్, గోద్రేజ్, హావెల్స్ (లాయిడ్స్), ఎల్జీ, వోల్టాస్, ఓ'జనరల్, సామ్‌సంగ్ వంటి ప్రముఖ బ్రాండ్లు ఈ పథకంపై తమ అభిప్రాయాలను తెలియజేయాలని ప్రభుత్వం ఆహ్వానించింది. దేశంలో పెరుగుతున్న ఎండల కారణంగా చల్లదనం కోసం విద్యుత్ వినియోగం వేగంగా పెరుగుతోంది. 2023-24లో నగరాల్లో గంటకు 500 టెరావాట్ల విద్యుత్తును వినియోగించారు. దేశం మొత్తం వినియోగంలో దాదాపు మూడింట ఒక వంతుగా ఉంది. ఈ విద్యుత్‌లో దాదాపు 25 శాతం విద్యుత్‌ను కేవలం చల్లదనం కోసమే ప్రజలు వినియోగించారు. దేశంలో ఏసీ డిమాండ్ 2021-22లో 84 లక్షల యూనిట్ల నుంచి 2023-24 నాటికి 1 కోటి యూనిట్లకు పెరిగింది. బీఈఈ నివేదిక ప్రకారం 2017-18లో 8 శాతం ఇళ్లలో ఏసీలు ఉన్నాయి. ఇది 2027-28 నాటికి 21 శాతానికి, 2037-38 నాటికి 40 శాతానికి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.



## భారత ప్రధానమంత్రి 120వ మాన్ కి బాత్ కార్యక్రమంలో దేశ ప్రజలకు పలు సూచనలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 30 భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నిర్వహించినటువంటి 120వ మాన్ కి బాత్ కార్యక్రమంలో దేశ ప్రజలకు పలు సూచనలు చేశారు. అందులో భాగంగా ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగస్వామ్యం కావాలన్నారు. యోగ ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా బలవంతం కావాలని అన్నారు. సమ్మర్ సీజన్లో చిన్నారులు స్కిల్స్ తో పాటు కొత్త హాబీలు నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. సెలవుల్లో సామాజిక సేవలో పాల్గొనాలని చిన్నారులకు అడ్వైస్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్,మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య, కిసాన్ మోర్చా మాజీ మండల అధ్యక్షులు బండారు మహేందర్ రెడ్డి,కడారి ఐలయ్య యాదవ్,ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, ఊదరి రంగయ్య, పర్నె అంజిరెడ్డి,పర్నే మహేశ్వర్ రెడ్డి, కొండాపురం దుర్గయ్య పర్నే శేఖర్ రెడ్డి,పల్లె వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, ఎర్రగోని,బత్తిని దాసు,ఎర్రగోని శ్రీను,పర్నే శ్రీకాంత్ రెడ్డి, 26వ బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, 27వ బూత్ అధ్యక్షులు ఇటుకల దామోదర్ రెడ్డి, పోలేపల్లి భాస్కర్,ఎర్రగోని మల్లేశం,బొడ్డు మల్లేశం,కృష్ణారెడ్డి, పెద్దగోని లింగమయ్య, బాతరాజు లింగస్వామి, బాతరాజు గణేష్, ఇటికాల రామకృష్ణ రెడ్డి,శివ శంకర్ కార్యకర్తలు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.